నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | మంగళవారం 5-1-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 131 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు

నేతన్నలకు ప్రయోజనం కలింగేలా చర్యలు
చేనేత సమీక్షలో మంత్రి కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): వరంగల్ జిల్లా కొడకండ్లలో మినీ టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి కే.తారక రామారావు తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విజ్ఞప్తి మేరకు అక్కడ ఉన్న నేతన్నలకు మరింత ప్రయోజనం కల్పించే దిశగా ఒక మినీ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో కొడకండ్లలో పార్క్ ఏర్పాటుకు ఉన్న అనుకూల పరిస్థితుల పరిగణలోకి తీసుకొని మినీ టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. కొడకండ్ల లో నైపుణ్యం కలిగిన వేలాదిమంది నేతన్నలు తమ పని కొనసాగిస్తున్నారని, చాలామందికి సరైన ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళారని, అయితే రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత, టెక్స్టైల్ రంగానికి ఇస్తున్న మద్దతు వల్ల అనేకమంది తెలంగాణకు తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఇదేవిధంగా కొడకండ్లలోనూ వందలాది మంది ఒక టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కావాలని కోరుతున్న నేపథ్యంలో మినీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. సోమవారం ప్రగతి భవన్‌లో జరిగిన టెక్స్టైల్ డిపార్ట్‌మెంట్ సమీక్ష సమావేశంలో మంత్రి కేటీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మినీ టెక్స్‌టైల్ పార్కు

ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసినందుకు పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కు వరంగల్ జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పార్క్ ద్వారా కొడకండ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సుమారు 20వేల నేతన్న కుటుంబాలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని దయాకర్ రావు అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్ చేనేత జౌళి రంగాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రస్తుతం నేతన్నల కోసం కొనసాగిస్తున్నఅన్ని సంక్షేమ కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పవర్ లూమ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ చీరల తయారీ కార్యక్రమాన్ని ఈసారి కూడా కొనసాగిస్తామన్నారు. దీంతోపాటు గతంలో ప్రారంభించిన నేతన్నకు చేయూత కార్యక్రమం ద్వారా కరొన సంక్షోభ కాలంలో నేతన్నలకు పెద్దఎత్తున ప్రయోజనం కలిగిందన్నారు. కాల పరిమితి కన్నా ముందే తమ పొదుపుతో పాటు ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ని ఒకేసారి వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపు ద్వారా సుమారు 95 కోట్ల రూపాయలు, 25వేల మంది నేతన్నల కుటుంబాలకు అందాయన్నారు. ఈ కార్యక్రమాన్ని తిరిగి కొనసాగించాలని నేతన్నల నుంచి వస్తున్న సూచన మేరకు త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టనున్న బ్జడెట్లో టెక్స్టైల్ మరియు చేనేత రంగాల కి కేటాయించాల్సిన అంశాలకు సంబంధించి పూర్తి కసరత్తు చేయాలని టెక్స్టైల్ డిపా÷-టం÷-మెంట్ తరఫున ఒక నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

కరోనా వ్యాక్సిన్ ఆమోదం దేశానికే గర్వకారణం : గవర్నర్ తమిళిసై

హైదరాబాద్, జనవరి 4: కరోనా వ్యాక్సిన్‌కు కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ ఆమోదం తెలపడం దేశం గర్వించదగ్గ విషయమని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. చెన్నైకి చెందిన శ్రీరామచంద్ర మెడికల్ కళాశాల 7 రోజులపాటు నిర్వహించనున్న పాథాలజీ వార్షిక ర్యాపిడ్ రివ్యూ కోర్సు (ఎస్‌పీఏఆర్ ఆర్‌సీ-2021)ను సోమవారం ఆమె వర్చువల్ పద్ధతిలో ప్రారంభించి మాట్లాడారు. వ్యాక్సిన్ తయారీ, అభివృద్ధిలో భారత్ చొరవను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసించిందని గుర్తు చేశారు.

వ్యాక్సిన్‌ను డబ్ల్యూహెచ్ఓ ఆమోదించడం మన శాస్త్రవేత్తల సామర్థ్యానికి నిదర్శనం అని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న చాలాదేశాలు భారత్ తయారు చేసిన టీకా కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు. భారత పరిశోధనపై విమర్శలకు టీకా అభివృద్ధితో మన శాస్త్రవేత్తలు సమాధానం చెప్పారని అన్నారు. ప్రధాని మోడీ దూరదృష్టితో పరిశోధన సంస్థలకు ఆర్థిక ఊతం ఇచ్చి శాస్త్రవేత్తల్లో ధైర్యం నింపడంతోనే వ్యాక్సిన్ తయారీ సాధ్యమైందని గవర్నర్ పేర్కొన్నారు.

కోవాగ్జిన్‌పై రాజకీయాలు వద్దు : భారత్ బయోటెక్ ఎండీ

హైదరాబాద్, జనవరి 4: భారత్ బయోటెక్ సంస్థ తయారు చేసిన కోవిడ్ టీకా కోవాగ్జిన్ వినియోగం కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విపక్షాలు ఆ వ్యాక్సిన్‌పై అనుమానాలు వ్యక్తం చేశాయి. ఎటువంటి డేటా ఇవ్వకుండా కోవాగ్జిన్ టీకాకు ఎలా అనుమతి ఇస్తారని విపక్షాలు నిలదీశాయి. ఈ సందర్భంగా ఇవాళ భారత్‌బయోటెక్ సంస్థ చైర్మన్ కృష్ణ ఎల్లా మీడియాతో మాట్లాడారు. తమ సంస్థకు అనుభవం లేదని ఆరోపణలు చేయడం సరికాదు అని ఆయన అన్నారు. తమది గ్లోబల్ కంపెనీ అని, ఇప్పటికే అనేక రకాల వ్యాక్సిన్లను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. తమ కంపెనీ ఇప్పటి వరకు 16 రకాల టీకాలను తయారు చేసినట్లు కృష్ణ ఎల్లా చెప్పారు.

వాస్తవానికి కోవాగ్జిన్ మూడవ దశ ట్రయల్స్ జరుగుతున్నాయి. కానీ ఆ టీకాను సడన్‌గా అనుమతి ఇవ్వడం పట్ల వివాదం అయ్యింది. ఈ నేపథ్యంలో వివరణ ఇచ్చిన చైర్మన్ కృష్ణ ఎల్లా.. తమ సంస్థ ప్రపంచ దేశాల కోసం టీకాలను తయారు చేస్తుందన్నారు. కేవలం భారత్‌లో మాత్రమే తమ టీకాలను వాడరన్నారు. కోవాగ్జిన్ కోసం బ్రిటన్‌లోనూ ట్రయల్స్ జరిగాయన్నారు. డేటా అంశంలో పారదర్శకంగా లేమని చెప్పడం అసత్యమని ఆయన అన్నారు.

ఎస్సీ, ఎస్టీ యువతకు ప్రభుత్వ ప్రోత్సాహం : సీఎస్

హైదరాబాద్, జనవరి 4: ఎస్సీ, ఎస్టీ యువత వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు అవసరమైన సహాయం అందించడంతోపాటు ఉద్యోగ అవకాశాల కల్పించేందుకు సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ తెలిపారు. సోమవారం బీఆర్‌కేఆర్ భవన్‌లో డీఐసీసీఐ (దళిత్ ఇండియా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) బృందం సీఎస్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల యువత పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తున్నదని అన్నారు.

డీఐసీసీఐ ద్వారా వ్యవస్థాపకతను పెంపొందించేందుకు చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. వివిధ పరిశ్రమల్లో సృజనాత్మక ఆలోచనలు అమలు చేస్తున్న డీఐసీసీఐని సీఎస్ అభినందించారు. ప్రభుత్వం సీఎం ఎస్టీ ఎంటర్ ప్రెన్యూర్ ఇన్నోవేషన్ ద్వారా యువతకు విజయవంతంగా శిక్షణను అందిస్తుందన్నారు. మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో పరిశ్రమల రంగంలో గణనీయ పురోగతిని సాధించిందన్నారు. ఎంటర్ ప్రెన్యూర్ షిప్ రంగంలో నూతన ఆలోచనలు, ఆవిష్కరణలకు కృషిచేయాలని సీఎస్ వారిని కోరారు. డీఐసీసీఐ ప్రతినిధులు అరుణ దాసరి, రవి కుమార్ నర్రా, రాహుల్ కిరణ్, సురేశ్ నాయక్, మున్నయ్య తమనం, మునీంధర్, రమేశ్ నాయక్, వెంకటేశ్వర్ రావు, పరమేశ్ పాల్గొన్నారు.

అటవీ సంపద కాపాడడంలో నిరంతర కృషి

అటవీ అధికారుల క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): అటవీ సంపదను కాపాడేందుకు అటవీ అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారన్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అటవీ అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

సోమవారం అరణ్య భవన్‌లో అటవీ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి శాంతికుమారితో కలిసి తెలంగాణ జూనియర్ అటవీ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణులు, అటవీ సంపదను కాపాడేందుకు అటవీ అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో అడవులను కాపాడటంలో, పెంచడంలో జూనియర్ అటవీ అధికారుల పాత్ర అమూల్యమైనదని, క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు వల్లే సత్ఫలితాలను సాధించగలుగుతున్నామని తెలిపారు. జంతు జాలాన్ని, ప్రకృతి సంపదను పరిరక్షించే క్రమంలో పలువురు అటవీ సిబ్బంది తమ ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్భాలున్నాయని చెప్పారు. రాష్ట్ర సాధన తర్వాత సీఎం కేసీఆర్ అడవుల రక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, హరిత హారం కార్యక్రమం వల్ల తెలంగాణలో పచ్చదనం పెరిగిందని గుర్తు చేశారు. అటవీ శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేశామని, మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సర్కారు ఎన్నో నిర్ణయాలు తీసుకుందని, త్వరలోనే పీఆర్సీ, ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు, తదితర అకాంక్షలన్ని త్వరలోనే నెరవేరనున్నాయని పేర్కొన్నారు.

సింగరేణి కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జనవరి 4: సింగరేణి కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మిక సంఘం టీబీజీకేఎస్ నాయకులు, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, కవితను హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న సింగరేణి కార్మికులకు ఎమ్మెల్సీ కవిత ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు పలు వినతులను ప్రస్తావించగా.. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఆరెపల్లి రాజేందర్, రాజేశ్వర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీల్లో ప్రవేశ పరీక్షలపై 7న ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి4(ఆర్ఎన్ఎ): దేశం లోని ప్రముఖ విద్యాసంస్థలైన ఐఐటీలలో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల తేదీలపై మరో మూడు రోజుల్లో స్పష్టత రానుంది. జనవరి 7న కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ నిషాంక్ పరీక్ష తేదీలను ప్రకటించనున్నారు. గురువారం ట్విటర్ ద్వారా విద్యార్థులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల తేదీలను ప్రకటించడంతోపాటు, ఐఐటీలలో ప్రవేశాలకు సంబంధించిన విధివిధానాలను వెల్లడించనున్నారు. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. జేఈఈ మేయిన్-2021 పరీక్ష తేదీలను ఇప్పటికే ప్రకటించారు. ఈ పరీక్ష వచ్చే నెల 23 నుంచి 26 వరకు జరుగనున్నాయి. ఈ పరీక్ష కోసం దరఖాస్తు గడువు జనవరి 16తో ముగిసింది.

ఏపీలో కొత్తగా 128 కరోనా కేసులు

అమరావతి, జనవరి 4: ఏపీలో గడిచిన 24 గంటల వ్యవధిలో కొత్తగా 128 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వైరస్ బారినపడిన వారిలో 252 మంది కోలుకున్నారు. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఏపీలో ఇప్పటివరకు 8,83,210 కొవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 8,73,149 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. మరో 2,943 మంది దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. 7,118 మంది ప్రాణాలు కోల్పోయారని వైద్య ఆరోగ్యశాఖ ఆదివారం నివేదికలో వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో 29,714 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు 1,20,02,494 శాంపిళ్లను పరీక్షించినట్లు పేర్కొంది.

అంధుల ఆరాధ్యదైవం లూయిస్ బ్రెయిలీ : మంత్రి కొప్పుల

హైదరాబాద్, జనవరి 4: అంధుల ఆరాధ్యదైవం లూయిస్ బ్రెయిలీ అన్ని సంక్షేమశాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

లూయిస్ బ్రెయిలీ 212వ జయంతి సందర్భంగా సోమవారం మలక్‌పేటలోని ఆర్థిక సహకార సంస్థ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వర్చువల్ సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. కళ్లు లేని వారి కన్నీళ్లు తుడిచి అక్షరజ్ఞానం అందించి వారి తలరాతను మార్చిన మహోన్నత వ్యక్తి బ్రెయిలీ అని కొనియాడారు.

సంస్థ ప్రాంగణంలోని బధిరుల ఉన్నత పాఠశాలను ఏదో సంస్థకు అప్పగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని చెప్పారు.

ఇది మీకోసమే ఏర్పాటు చేశారని యథాతథంగా కొనసాగుతుందని హామీ ఇవ్వడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తంచేస్తూ చప్పట్లు కొట్టారు. బ్రెయిలీ జయంతి వేడుకల్లో దివ్యాంగులు, వయోవృద్ధులు, మాతా శిశుసంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి దివ్యా దేవరాజన్, దివ్యాంగుల ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, కమిషనర్ శైలజ, జనరల్ మేనేజర్ ప్రభంజన్ రావులతో పాటు అంధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

తొలి తెలుగాండ్రు వంగ సీమకు
పటలీపుల పెవలిన స్త్రుతిఅక్షరములనే
ఆటవెల పద్దెము కురియుట
నళినాక్షుండు "మమతాబెనర్జి"పైననే!!

(జనవరి 5 పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జననం..)

-రాధశ్రీ
సెల్: 9494481210

ఆహ్వానము

జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్

జివిఆర్ మైత్రీ పురస్కారాల ప్రదానోత్సవం

ముఖ్యఅతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఏ.ఎస్. (ర),
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఛైర్మన్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్

సభాధ్యక్షులు : శ్రీ లంక లక్ష్మీనారాయణ, విశ్రాంత అదనపు కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ , ఒ.ఎస్.డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ

అతిథి సత్కారం : శ్రీ కె.వి.ఎస్.కె.ఎస్.పాపారావు
విశ్రాంత అదనపు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ

నూతన వస్త్రాల బహూకరణ : శ్రీమతి జి. కృష్ణవేణి
అదనపు కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ

పురస్కార స్వీకర్తలు

శ్రీ బొబ్బిలి భాస్కరరెడ్డి
సంగీతం
విశ్రాంత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, హోంశాఖ

శ్రీ శ్రీధర వెంకట రాధాకృష్ణమూర్తి
సాహిత్యం
విశ్రాంత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ఉపకార్యదర్శి, న్యాయశాఖ

సరసి (శ్రీ ఎస్. రామనరసింహం)
కార్టూనిస్టు, రచయిత
విశ్రాంత ఉభయ తెలుగు రాష్ట్రాల శాసనసభ సచివాలయం, సహాయ కార్యదర్శి

10-01-2021, ఆదివారం, ఉదయం 10-00 గంటలకు
డా॥ కె.వి. రమణ గారి క్యాంపు కార్యాలయం, నఫీజ్ రెసిడెన్సీ, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్.

లయన్ గుదిబండి వెంకటరెడ్డి
చైర్మన్

లయన్ వి.వి. రాఘవరెడ్డి
ప్రధాన కార్యదర్శి

పెద్దూరి వెంకటదాసు
సంయుక్త కార్యదర్శి

ఎపిలో అరాచక పర్వం

నేటినిజం
మంగళవారం 5-1-2021

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఓ వైపు దేవాలయాల విధ్వంసం, మరోవైపు ప్రత్యర్థుల హత్యలు నిత్యకృత్యంగా మారాయి. అలాగే మహిళలపై అకృత్యాలు ఆగడం లేదు. ఇవన్నీ జరుగుతన్నా కఠినంగా వ్యవహరించడంలేదు. ముష్కరులకు కఠిన హెచ్చరికలు ఇవ్వలేకపోతున్నారు. వరుసగా జరుగుతున్న ఘటనలు ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. వరుస ఘటనలపై అధికార పార్టీ నేతలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ఏడాదిగా వివిధ కార్యాక్రమాలపై దృష్టి సారించి ప్రజలను మచ్చిక చేసుకునే పథకాలను సాగించిన జగన్ సర్కార్ అనూహ్యంగా యూటర్న్ తీసుకుంది. ఓ వైపు సంక్షేమ పథకాలు సాగుతున్న వేళ తాజాగా ఆలయాలపై దాడులను, దేవతామూర్తుల ధ్వంసరచన సాగుతోంది. అలాగే ప్రత్యర్థి టిడిపి పార్టీ నేతలను దారుణంగా హత్యలు చేస్తున్నారు. ఇకపోతే అమరావతి ఆందోళనలను కేవలం కులపోరాటంగా చూపుతూ మూడురాజధానుల వ్యవహారంతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో హిందూ ఆలయాలపై జరుగు తున్న వరుస ఘటనలను చూస్తుంటే ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయిన అర్థం చేసుకోవచ్చు. రామతీర్థంలో 400 ఏళ్ల చరిత్ర కలిగిన కోదండరాముడి విగ్రహ శిరస్సు తొలగించారు.. ఇప్పుడు 40 ఏళ్ల చరిత్ర కలిగిన సీతామాత విగ్రహాన్ని విజయవాడలో హిందూ వ్యతిరేకులు ధ్వంసం చేశారు. సిఎం జగన్ మౌనంతో దేశానికి ఏం సందేశమిస్తున్నారన్నది అర్థం కావడం లేదు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడంలో కఠిన చర్యలు తీసుకోవడంలో వైఫల్యం కొట్టొచ్చినట్ఉల కనిపిస్తోంది. మహిళలపై, దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని బీజేపీ,టిడిపి, జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. దేవాలయాలపై దాడులను ఖండిస్తూ చేస్తున్న ఆందోళనలు తప్పుదారి పట్టించేలా వైకాపా నేతల ప్రకటనలు ఉంటున్నాయి. ఇదేదో టిడిపి చేస్తున్న కుట్రగా చూపే ప్రయత్నం చేసి రాజకీయ కోణంలో తప్పించుకునే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు కాక మరోటి కాదు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై, మహిళలపై దాడులు జరుగుతుంటే దేవదాయశాఖ మంత్రి ఏం చేస్తున్నారు. ఇకపోతే రాష్ట్రంలో మహిళ లకు రక్షణ కరువైంది. రాజధాని విషయంలో పట్టు సాధించేందుకు లేదా ఈ ఆందోళనల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు చేస్తున్న ప్రయత్నాలా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. అలాగే వైకాపా ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎంతసేపు రాజకీయ ప్రకటనలు తప్ప మరోదానిపై దృష్టి పెట్టడం లేదు. రాజధాని కోసం ప్రజలు చేస్తున్న ఆందోళనలను కేవలం చంద్రబాబు, ఆయన అనుచరులు సేకరించిన భూ సమస్యగా చిత్రీకరించి ముందుకు సాగడంతో సమస్య మరింత జటిలం అవుతోంది. తాజాగా జరుగుతున్న దేవాలయాలపై దాడుల వ్యవహారన్ని కూడా చంద్రబాబు సృష్టించిన సమస్యగా చూపుతూ ప్రభుత్వం తప్పించుకునే యత్నం చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు సమస్యలను పక్కన పెట్టి ప్రకటనలు చేస్తున్నారు. రామతీర్థం విషయంలో కూడా ఇదే జరుగుతోంది. సిఎం వైఎస్ జగన్, ఆయన మంత్రుల కూడా దూరాలోచన లేకుండా రాజధానిపై తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని వస్తున్న విమర్శలను ఖాతరు చేయడం లేదు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం వేరు.. రాజధానిని నిర్మించుకోవడం వేరన్న ధోరణిలో లేరు. అసలు రాజధాని అంటూ ఉంటే ఆర్థికంగా దాని చుట్టూ కార్యక్రమాలు బలపడుతాయి. ఈ దశలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా చోద్యం చూస్తోంది. ఏడాదిగా ఆందోళనలు సాగుతున్న వేళ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం నోరు విప్పడం లేదు. యధావిధిగానే మంత్రులంతా వివాదాస్పద ప్రకటనలు చేస్తున్నారు. ఎపిలో ఇప్పుడు ఏ తప్పు జరిగినా టిడిపిపై నెడుతూ తప్పించుకునే యత్నాల్లో ఉన్నారు. మరోవైపు సిబిఐ కేసుల్లో జగన్‌కు ఏదైనా అయితే భార్య భారతి సిఎం అవుతారన్న ప్రచారం జరుగుతోంది. తీవ్ర అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న ప్రజలకు నమ్మకం కలిగించి వారిలో స్థయిర్యం నింపాల్సిన జగన్ అమరావతిని ఓ కుల సమస్యగా తీసుకుని ముందుకు సాగడం ఆయన సంకుచిత దృష్టికి నిదర్శనంగా గుర్తించాలి. అనేక పథకాలతో ప్రజలకు డబ్బులు పందేరం చేస్తూ ఆదాయాలపై దృష్టి పెట్టక పోవడం వల్ల రాష్ట్రం దివాళా తీయడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పుడు ఆయన రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకుంటున్నారన్న విమర్శ బలంగా వినిపిస్తోంది. రాష్ట్రానికి అధికారిక రాజధాని ఏదో చెప్పకుండా మూడు ప్రాంతాల అభివృద్ధి అంటూ వివాదాలకు తెరతీసారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాజధాని మూడు ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం లేదు. ఈ క్రమంలో దేవాలయాలపై దాడులు, ప్రత్యర్థులపై కేసులు, హత్యలు,రేప్ ఘటనలు వంటి సంఘటనలు రాజకీయంగా అరాచకాలను సృష్టిస్తోంది. సిఎం జగన్‌మోహన్ రెడ్డి అండ చూసుకునే నేరగాళ్లు పేట్రేగిపోతున్నారు. ప్రశాంతంగా ఉండే రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. శాంతి భద్రతలను అధ:పాతాళానికి దిగజార్చారని వస్తున్న విమర్శలపై స్పందించడం లేదు. మంత్రులు బాధ్యతారాహిత్య ప్రకటనలు కూడా అప్రతిష్టగా మారాయి.

మహిళలకు అండగా షీ క్యాబ్స్

సంగారెడ్డిలో ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి,జనవరి4(ఆర్ఎన్ఎ): అతివలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.. పురుషులకు సమానంగా తామేమీ తీసిపోమని నిరూపిస్తున్నారు. ఇప్పటికే పలు రంగాల్లో తమ ప్రతిభ కనబర్చుతున్న మహిళామణులు డ్రైవింగ్‌లోనూ రాణిస్తున్నారు. ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వ సహకారంతో దూసుకుపోతున్నారు. మహిళా ప్రగతితోనే రాష్ట్ర, దేశ ప్రగతి సాధ్యమవుతుందనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రయోగాత్మకంగా సంగారెడ్డి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 'షీ క్యాబ్స్' పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 18 మంది మహిళలు దరఖాస్తు చేసుకుని డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 18 మంది మహిళలకు షీ క్యాబ్స్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, మాణిక్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా షీ క్యాబ్స్ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా సంగారెడ్డిలో ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మహిళలు విజయవంతంగా కార్లు నడిపి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. షీ క్యాబ్స్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎస్సీ లబ్దిదారులకు ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. 18 మందికి సబ్సిడీపై కార్లను ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.1,32,30,000లను ప్రభుత్వం ఖర్చు చేసింది. కార్లలో జీపీఎస్ వసతి, ఆప్రాన్, ఆండ్రాయిడ్ ఫోన్‌లను అందుబాటులో ఉంచడంతో పాటు మహిళలకు రక్షణగా పెప్పర్ స్ప్రేలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. 18-45 ఏండ్ల వయసున్న మహిళలను ఈ పథకానికి ఎంపిక చేశారు.

సాగర్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

అధికారుల అప్రమత్తతతో తప్పిన ముప్పు

నల్లగొండ,జనవరి4(ఆర్ఎన్ఎ): నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ఆవరణలో సోమవారం ఉదయం స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. ఓపెన్ యార్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూలింగ్ చేసే క్రమంలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు.

కరోనాకు వ్యాక్సిన్ రావడం అదృష్టం

బిజెపి నేతల ఘనత ఏమీ కాదన్న కాంగ్రెస్ నేత

పట్నా,జనవరి4(ఆర్ఎన్ఎ): కరోనా మహ్మమ్మారి నిర్మూలన కోసం కొవిషీల్డ్, కోవాగ్జిన్ టీకాలు అందుబాటులోకి రావడంతో త్వరలో ఆ వ్యాక్సిన్‌ల పంపిణీ మొదలు పెట్టేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో టీకాకు సంబంధించి రాజకీయ పార్టీల మధ్య వాద ప్రతివాదనలు ప్రారంభమయ్యాయి. తాజాగా బీహార్‌కు చెందిన కాంగ్రెస్ నేత అజిత్ శర్మ వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. కరోనా వ్యాక్సిన్ సురక్షితమా.. కాదా అనే విషయంలో తలెత్తుతున్న అనుమానాలపై ప్రశ్నలు లేవనెత్తారు. నూతన సంవత్సరం ఆరంభంలోనే వ్యాక్సిన్ రావడం ఆనందదాయకమని, అయితే వ్యాక్సిన్ రక్షణపై చాలామందిలో అనుమానాలున్నాయని చెప్పారు. రష్యా, అమెరికా దేశాధినేతలు ఏవిధంగానైతే తమ దేశంలో తొలి వ్యాక్సిన్‌ను తామే వేయించుకున్నారో.. అదేవిధంగా మన దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అగ్ర నేతలు ముందుగా టీకా వేయించుకోవాలన్నారు. ప్రధాని ముందుగా టీకా వేయించు కుంటే ప్రజలకు దానిపై నమ్మకం కుదురుతుందని అజిత్ శర్మ పేర్కొన్నారు. కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి రావడాన్ని బీజేపీ నేతలు తమ ఘనతగా చెప్పుకుంటున్నారని, వాస్తవానికి సీరం ఇన్‌స్టిట్యూట్, భారత్ బయోటెక్ సంస్థలు కాంగ్రెస్ హయాంలోనే ఏర్పడ్డాయన్న విషయాన్ని గుర్తించాలని ఆయన వ్యాఖ్యానించారు

వాట్సాప్ ద్వారా ప్రజావాణి..

మహబూబ్‌నగర్, జనవరి4: ప్రజావాణి వాట్సాప్ వీడియో కాల్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని మహబూబ్‌నగర్ అడిషనల్ కలెక్టర్ సీతారారావు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజావాణి వాట్సాప్ వీడియో కాల్ 9154463001 నెంబరుకు 16 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అందులో భూములకు సంబంధించిన ఫిర్యాదులు, డబుల్ బెడ్ రూములకు సంబంధించిన ఫిర్యాదులు, మున్సిపల్ కు సంబంధించిన తదితర ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులను నేరుగా సంబంధిత అధికారులతో మాట్లాడించారు. ప్రజావాణికి వచ్చిన అన్ని ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అధికారి శ్యాంసుందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజల్లో విశ్వాసం కలిగించగలగాలి

బిజెపి ద్వయంపై అప్పుడే భరోసా

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): తెలంగాణలో బలం పెంచుకుంటున్న బీజేపీ మున్ముందు ఎలాంటి వ్యూహం అనుసరించనున్నదనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. కెసిఆర్ అవినీతిపై యుద్ధం అంటూ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ప్రకటిస్తున్నా, అలాంటి విషయాలు ఉంటే బహిర్గతం చేస్తేనే ప్రజల్లో విశ్వసనీయత ఉంటుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా రాష్ట్రంలో అవినీతి జరిగి ఉంటే, లేకపోతే కేంద్ర నిధులను పక్కదారి పట్టించి ఉంటే వెల్లడించాలి. ఇలా వ్యక్తపరిచే వైఖరిపైనే పార్టీ ఎలా ఉండబోతుం దన్న దాన్నిబట్టి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆ పార్టీ మరింత బలపడుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంటుంది. బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ అనూహ్య ఫలితాలు సాధించడం ఒక ఎత్తయితే ప్రజలకు ఎలా మేలు చేయగలరో కూడా చెప్పగలగాలి. నిజానికి బిజెపికి బండికి రెండు చక్రల్లా ఇటు సంజయ్, అటు అర్వింద్ దూకుడు కలిసొచ్చింది. కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచేవరకు తెలంగాణలో చాలామందికి తెలియని బండి సంజయ్ ఇవాళ అందివచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ఎదిగారు. దుబ్బాకలో, నగరంలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో మంచి ప్రయత్నమే చేశారు. ఇకపోతే బిజెపి విసురు తున్న సవాళ్లు ఒక ఎత్తయితే చాపికింద నీరులా కెటిఆర్‌ను సిఎం చేసే ప్రయత్నాలు సాగుతున్నాయిన తాజా పరిణామాలు చెబుతున్నాయి. అంతేగాకుండా ఢిల్లీ పెద్దలు అనుగ్రహిస్తే ఎన్‌డిఎలో భాగస్వామ్యం కావడానికి కెసిఆర్ ఉత్సుకతగా ఉన్నారని తెలుస్తోంది. వరుస పరాభవాలను ఎదుర్కొంటున్న తెలంగాణ సీఎం కేసీఆర్ ముమ్ముందు ఎలాంటి సవాళ్లను ఎదుర్కోబోతున్నారన్నది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. కెసిఆర్ వ్యూహం ప్రకారం కొడుకు సిఎం చేసి, తను కేంద్ర ప్రభుత్వంలో చేరాలని చూస్తున్నట్లు ఢిల్లీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. బండి సంజయ్ అనూహ్యంగా ఢిల్లీకి వెళ్లడం కూడా అనుమానాలకు తావిస్తోంది. పార్టీ అగ్రనేతలతో ఆయన ఏం చర్చిస్తారన్న ఆసక్తి నెలకొంది. అయితే ఉద్యోగ సంఘాలకు వరాలు ప్రకటించడం చూస్తుంటే కెసిఆర్ వైఖరిలో మార్పు వచ్చిందా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించడానికి కేసీఆర్ మొగ్గుచూపితే, తెలంగాణ రాజకీయాలపై ఆయన తన పట్టును మళ్లీ బిగించవచ్చు. అలా జరగని పక్షంలో ఆయనకు ఇంటా బయటా సవాళ్లు తప్పవు. జాతీయస్థాయిలో ఢీ కొంటానని ప్రకటనలు చేసినందున బీజేపీ కేంద్ర నాయకత్వం ఆయనను టార్గెట్ చేయకుండా ఉంటుందా అన్నది కూడా ముఖ్యమే. కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతి ఎక్కడెక్కడ జరిగింది అని కమలనాథులు ఆరా తీయడం మొదలు పెట్టారని సమాచారం. బలమైన ఆధారాలు లభిస్తే కేసీఆర్‌ను కేసుల్లో ఇరికించి మరింత బలహీనపరిచే ఎత్తుగడలకు బీజేపీ నాయకులు పదును పెట్టడం ఖాయం. వీటిని తప్పించుకునేందుకు కెసిఆర్ బిజెపికి చేరువవుతున్నారని ప్రచారం సాగుతోంది. టీఆర్ఎస్-మజ్లిస్ పార్టీల మధ్య నెలకొన్న మైత్రిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణలో పూర్తిస్థాయిలో బలపడాలని కమలనాథులు ఆలోచిస్తున్నారు. రాబోయే మేయర్ ఎన్నికలో టిఆర్ఎస్ ఎలాంటి వ్యూహం అవలంబిస్తార్నది కూడా ముఖ్యం కానుంది. అలాగే బండి సంజయ్ ఏ మేరకు పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళతారన్నది చూడాలి. మొన్నటి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా పరోక్షంగా సందేశాలు పంపడంతో సెటిలర్లు టీఆర్ఎస్‌కు ఓటేశారన్న ప్రచారం సాగింది. అటు వైకాపా,ఇటు ఎంఐఎంల సహకారంతో ఈ మాత్రం సీట్లు వచ్చాయని బిజెపి నేతలు నమ్ముతున్నారు. దీంతో ఈ రెండు పార్టీలను టార్గెట్ చేసుకుఇన బిజెపి రాజకీయ కార్యాచరణ చేపట్టే అవకాశం ఉంది. ఒకవేళ కెటిఆర్‌కు సిఎం పదవి అప్పగిస్తే ట్రబుల్ షూటర్‌గా పేరొందిన మేనల్లుడు హరీశ్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించి కార్యనిర్వాహక అధ్యక్షుడిని చేస్తారని అంటున్నారు. దుబ్బాకలో పార్టీకి ఓటమిని తప్పించలేకపోయినా ఆయన పట్ల కెసిఆర్‌కు సానుకూల ధోరణి ఉంది. మొత్తంగా టిఆర్ఎస్ రాజకీయాలను బిజెపి కూడా నిశితంగా గమనిస్తోంది. దానికి అనుగుణంగా కార్యాచరణ చేస్తుందనడంలో సందేహంలేదు. అయితే బిజెపి ప్రజల్లో ఎలాంటి భరోసా నింపుతుందన్నదే ముఖ్యం.

మహిళా చీఫ్ పదవి కోసం అప్పుడే పోటీ?

పిసిసి చీఫ్ ఎవరో నిర్ణయించకుండానే పదవులపై చర్చ

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): కొత్త పీసీసీ చీఫ్ ఎంపిక ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఎవరికి వారు పోటీ పడుతున్న వేళ తోణ నిర్ణయం తీసుకోవడంలో కాంగ్రెస్ అధిష్ఠానం కూడా ముందుకు రావడం లేదు. ఉత్తమ్ రాజీనామా చేస్తే తదుపరి నేత ఎవరన్నది ముందే నిర్ణయించుకోవడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యింది. కాంగ్రెస్ పటిష్టత సంగతి ఎలా ఉన్నా పదవు లకోసం పోటీ మాత్రం తీవ్రంగానే ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి రాజకీయాలు అందరికీ అనుభమే. అలాగే అనుబంధ పదఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్‌లో పదవులపై అప్పుడే సిగపట్లు మొదలయ్యాయని సర్వత్రా విమర్శలు ఉన్నాయి. సొంత టీమ్‌లు సిద్ధం చేసుకునేందుకు తెరవెనక ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో పార్టీలో చర్చ జరగుఉతోంది. పిసిసి చీఫ్ ఎవరన్నది ఇంకా తేలక ముందే మహిళా కాంగ్రెస్ ఎవరన్న దానిపైనా చర్చ సాగుతోంది. అలాగే ఓ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి మహిళకు ఇవ్వాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. ఈ అంశంపై ప్రచారం జరగడం వెనక కూడా కొందరు నాయకులు వ్యూహం ఉందన్నది గాంధీభవన్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ విషయం లోనే ఎమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి కొండా సురేఖ మధ్య పోటీ ఉన్నట్లు సమాచారం. ఇద్దరూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మహిళా నాయకులే కావడంతో ఓరుగల్లు రాజకీయం కూడా వేడెక్కుతోంది. కొత్త పీసీసీ చీఫ్ ఎంపిక సందర్భంగా పిసిసి తరఫున ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్ అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఆ సమయంలో మాజీమంత్రి కొండా సురేఖకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి అనే ప్రస్తావన వచ్చినట్టు సమాచారం. అప్పటి నుంచి వరంగల్ జిల్లా నాయకుల్లో కొత్త చర్చ మొదలైంది. ఈ చర్చ ఇక్కడితో ఆగకుండా.. ఎమ్మెల్యే సీతక్కకు మహిళా కాంగ్రెస్ పదవి ఇస్తారని కూడా చర్చ తెరమీదకు వచ్చింది. మరోవైపు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎవరన్న దానిపై చర్చ సాగుతోంది. సురేఖకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తే.. పార్టీలో పట్టు సాధిస్తారని.. అప్పుడు సీతక్కకు పదవి ఇచ్చినా ఇబ్బందిఉండదని అంటున్నారు. ఇప్పటికే పార్టీలో సీతక్క రేవంత్ వర్గానికి చెందిన మనిషి అని ముద్రపడిన నందర్భంగా.. ఈ కొత్త చర్చ జోరందుకోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే కొత్త పీసీసీ టీమ్‌లో ఆమెకు మహిళా కాంగ్రెస్ బాధ్యతలు ఇస్తారని ప్రచారం జరుగుతోంది.. అయితే మహిళా కాంగ్రెస్ పదవి కంటే.. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి పార్టీలో కీలకంగా భావిస్తున్నారు. ఇందిరా శోభా, మరో కాంగ్రెస్ నేత సునీతారావు సైతం మహిళా కాంగ్రెస్ చీఫ్ పోస్ట్‌పై కన్నేశారని అంటున్నారు. ఎవరికి ఏ పదవి అన్నది ఢిల్లీ ఇంకా తేల్చలేదు. అక్కడి నుంచి ఎప్పుడు ప్రకటన వస్తుందా అని అంతా ఎదురు చూస్తున్నారు. కానీ.. ఈలోపుగా ఇక్కడి నేతల మధ్య పదవుల విషయమై అప్పుడే చర్చ జరుగుతోంది. పిసిసి కమిటీ కొలిక్కి రాకుండానేమహిళా కాంగ్రెస్ చీఫ్ పదవిపై చర్చ జరగడం గమనార్హం. రానున్న రోజుల్లో ఈ తగాదాలు ఇంకెన్ని మలుపులు తిరుగుతాయో చూడాలి. పిసిసి చీఫ్ సమా అన్ని పదవులకు కాంగ్రెస్‌లో ముందునుంచీ డిమాండ్ ఉంది.

వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు : మంత్రి వేముల

నిజామాబాద్, జనవరి 4: ముఖ్య మంత్రి కేసీఆర్ మీద వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బాల్కొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కొందరు స్థాయికి మించి సీఎంపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. ఇలాంటి వాటిని సహించేది లేదన్నారు. మా సహనాన్ని పరిక్షించొద్దు. మీ వైఖరి మార్చుకోకుంటే టీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో మిమ్మల్ని అడ్డుకుంటారని బీజేపీ పార్టీని హెచ్చరించారు.

కేసీఆర్‌ను జైల్లో పెట్టేంత ధైర్యం ఉందా.. తెలంగాణ ను అభివృద్ధి చేస్తున్నందుకు జైల్లో పెడ్తారా? అని సూటిగా ప్రశ్నించారు. రైతులకు సాగునీరు, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుండటం తప్పా అని ప్రశ్నించారు. ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తామని రైతులను మోసం చేసి, రైతు పక్షపాతి కేసీఆర్ ప్రభుత్వం గురించి మాట్లాడుతా? నిన్ను, మీ పార్టీని రైతులు తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

పన్నెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ అమలవుతున్నటువంటి ఒక్క సంక్షేమ పథకాన్ని అయినా చూపించగలరా అని సవాల్ విసిరారు. తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు.

రైతుబంధు వద్దనుకునే వాళ్ల కోసం 'గివ్ ఇట్ అప్'

నారాయణపేట, జనవరి4 : రైతుబంధు పథకాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాలనుకుంటున్న పట్టాదారులు తమ వ్యవసాయ విస్తీర్ణాధికారులకు 'గివ్ ఇట్ అప్' ఫారం ద్వారా వివరాలు పూర్తి చేసి ఇవ్వవచ్చని కలెక్టర్ డి. హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పట్టాదారులు ఎవరైతే తమ రైతు బంధును వదులుకోవాలనుకుంటున్నారో అలాంటి వారికి గివ్ ఇట్ అప్ ద్వారా అవకాశాన్ని కల్పించారని తెలియజేసారు. 2020 యాసంగిలో పొందిన డబ్బులను సైతం గివ్ ఇట్ అప్ ఫ్రాన్ని పూరించి చెక్కు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో వ్యవసాయ విస్తీర్ణాధికారిని గాని, మండల వ్యవసాయ అధికారికి అప్పగించాలన్నారు. వాటిని రైతు బంధు పోర్టల్ ద్వారా తెలంగాణా రైతుబంధు సమితికి వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ ద్వారా పంపినున్నట్లు ఆమె తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని హరిచందన కోరారు.

సవాళ్లతో హోరెత్తిస్తున్న టీడీపీ నేతలు

తాజా ఘటనలతో మళ్లీ చురుకుగా శ్రేణులు

అమరావతి,జనవరి4(ఆర్ఎన్ఎ): ఏపీలో ఏడాదిన్నరగా అధికారపార్టీపై విమర్శలకు పరిమితమైన టీడీపీ నేతలు గేర్ మార్చారు. మాటల తూటాలతోపాటు ప్రమాణాలకు సిద్ధమా అని రోడ్డెక్కుతున్నారు. ఇందుకు దేవుడి గుళ్లను వేదికగా చేసుకుని వేడి పుట్టిస్తున్నారు. గత వారం రోజులుగా వివిధ ఘటనల వల్ల ప్రజల అటెన్షన్ తీసుకోవడంలో సఫలమైనట్టు టీడీపీ నేతలు భావిస్తున్నారు. వీటిపై మీడియాలోనూ.. సోషల్ మీడియా వేదికగానూ బాగానే కవరేజ్ వచ్చిందని సంబరపడుతున్నారు. అయితే ఈ కవరేజ్ వల్ల పార్టీకి మైలేజ్ వచ్చిందా లేదా అన్నది ఎవరూ చెప్పలేని పరిస్థితి. దీనిపై ఎవరి అభిప్రాయం వారిదే. ఈ సవాళ్ల పర్వంలో వ్యక్తిగత అంశాలే ఎక్కువ ఉన్నాయని.. ప్రజలకు చెందిన ఇతర అంశాలపై రచ్చ జరిగి ఉంటే పార్టీకి మైలేజ్ వచ్చేదని కొందరి వాదన. ప్రజల అటెన్షన్ ద్వారా కవరేజ్ మాత్రమే వచ్చిందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో మొదలైన ఈ వ్యవహారం ఇతర జిల్లాలకు పాకింది. కొన్నిచోట్ల ప్రమాణాలు.. మరికొన్ని చోట్ల దీక్షలతో హోరెత్తిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణారెడ్డి మధ్య సవాళ్లు రాష్ట్రవ్యాప్తంగా చర్చగా దారితీశాయి. ఇద్దరు నాయకులు వినాయకుడి దగ్గరకు వెళ్లి ప్రమాణం చేశారు. ఈ ఘటన తర్వాత విశాఖలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సైతం తనపై వచ్చిన ఆరోపణలకు ప్రమాణాలకు సిద్ధమని ప్రకటించారు. ఈ సవాల్‌కు అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే గుడివాడ అమరనాథ్ సైఅనడంతో రోజంతా హైడ్రామా నడిచింది. శ్రీకాకుళం జిల్లా పలాసలో గౌతు లచ్చన్న విగ్రహం రగడ సైతం ఆ ప్రాంతంలో రాజకీయ వేడి రగిలించింది. పల్నాడు పార్టీ సభలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని తొడకొట్టి సవాల్ చేయడం టీడీపీలో చర్చకు దారితీసింది. ఈ వివాదాలలో పార్టీ నేతల స్పందన చంద్రబాబుకు సంతోషం తీసుకొచ్చిందట. ఆయనే స్వయంగా ఆయా నాయకులకు ఫోన్ చేసి అభినందించారట. అధికారపార్టీపై ఇదే తరహా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని టీడీపీ అధినేత పిలుపు ఇచ్చారు. తాడిపత్రి రగడ, పులివెందులలో టీ

రాజన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు

రాజన్న సిరిసిల్ల, జనవరి 4 (నేటినిజం ప్రతినిధి):రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రం వేములవాడ రాజన్న దేవాలయం భక్తులతో కిటకిటలాడుతున్నది. సోమవారం కావడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు క్యూ లైన్లలో వేచి ఉన్నారు. దీంతో స్వామివారి దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. కోడెలను మొక్కులుగా చెల్లిస్తున్నారు. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుని దర్శనానికి ఏర్పట్లు చేశారు. కాగా, ప్రతి సోమవారం సాధారణంగా 50 వేలకుపైగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని అధికారులు తెలిపారు. అయితే ఈరోజు అంతకంటే

కలియుగం క్లైమాక్స్ అంటే ఇదేనేమో?

అమరావతి,జనవరి 4: రాష్ట్రంలో వరుస విగ్రహాల ధ్వంసంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి విగ్రహాలు పగలగొడితే ఎవరికి లాభం? మతాల మధ్య చిచ్చు పెడితే ఎవరికి ఉపయోగం? ఎవరిని టార్గెట్ చేసి ఇలాంటి కుట్రలు చేస్తున్నారని సీఎం జగన్ ప్రశ్నించారు.

'దేవుడి విగ్రహాలతో రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారు. కలియుగం క్లైమాక్స్ అంటే ఇదేనేమో? సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రతిసారీ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆలయాలు ధ్వంసం చేస్తూ సంక్షేమ పథకాలకు ప్రచారం రాకుండా చేశారు. తొమ్మిదిసార్లు ప్రభుత్వ పథకాల ప్రారంభ సమయంలోనే చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రారంభించే ముందు రోజే ఇలాంటివి జరుగుతున్నాయి. ఇది పొలిటికల్ గెరిల్లా వార్. 20వేల ఆలయాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు పెట్టాం. మారుమూల ప్రాంతాల్లో అర్ధరాత్రి దాడులు చేస్తున్నారని' జగన్ పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ కలిసినూతన సంవత్సర శుభాకాంక్షల అల్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, జనవరి 4 (నేటినిజం ప్రతినిధి):సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ కృష్ణ భాస్కర్ ,సహాయ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కుఅల్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంఘం తరపున అధ్యక్షులు అఫ్జల్ ఉల్ రహమాన్,వర్కింగ్ ప్రెసిడెంట్ వహీద్ ఉపాధ్యక్షులు తపజు అహ్మద్,నూరద్దీన్, రహీం,తహ సీన్, జమీల్, షరీఫ్, నసీర్ రహీమ్ , కలెక్టర్ కు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేసి పుష్పగుచ్చాలు అందజేశారు

జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

రాజన్న సిరిసిల్ల, జనవరి 4 (నేటినిజం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ కు 2021 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువలా అందాయి.

సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్, సహాయ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జెడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జిల్లా అధికారుల సంఘం తరపున అధ్యక్షులు రణధీర్ రెడ్డి, సభ్యులు డీఆర్డీఓ కె. కౌటిల్య, డీపీఓ రవీందర్, జౌళి శాఖ ఏడీ అశోక్ రావు, డీసీఓ బుద్ధ నాయుడు, టీఎన్జీవో సంఘం తరపున అధ్యక్షులు ప్రవీణ్, సభ్యులు, తహసీల్దార్ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

టిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన సింగిల్విండో చైర్మన్

రాజన్న సిరిసిల్ల, జనవరి 4 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలం దేవుని తండా కు చెందిన టిఆర్ఎస్ నాయకులు సరి లాల్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ పరామర్శించారు, సరిలాల్ రామారావు పల్లి గ్రామంలో వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో సరి లాల్ చేతి విరిగింది,

అటవీ అధికారులు అంకితభావంతో పని చేయాలి: మంత్రి అల్లోల

హైదరాబాద్, జనవరి 4: అటవీ సంపదను కాపాడేందుకు అటవీ అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారన్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అటవీ అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సోమవారం అరణ్య భవన్‌లో అటవీ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి శాంతికుమారితో కలిసి తెలంగాణ జూనియర్ అటవీ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణులు, అటవీ సంపదను కాపాడేందుకు అటవీ అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో అడవులను కాపాడటంలో, పెంచడంలో జూనియర్ అటవీ అధికారుల పాత్ర అమూల్యమైనదని, క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు వల్లే సత్ఫలితాలను సాధించ గలుగుతున్నామని తెలిపారు.

జంతు జాలాన్ని, ప్రకృతి సంపదను పరిరక్షించే క్రమంలో పలువురు అటవీ సిబ్బంది తమ ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్భాలున్నాయని చెప్పారు. రాష్ట్ర సాధన తర్వాత సీఎం కేసీఆర్ అడవుల రక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, హరిత హారం కార్యక్రమం వల్ల తెలంగాణలో పచ్చదనం పెరిగిందని గుర్తు చేశారు. అటవీ శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేశామని, మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సర్కారు ఎన్నో నిర్ణయాలు తీసుకుందని, త్వరలోనే పీఆర్సీ, ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు, తదితర అకాంక్షలన్ని త్వరలోనే నెరవేరనున్నాయని పేర్కొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం ప్లస్సా..మైనస్సా !

అన్నకు పదవి కోసమే రాజగోపాల్ పార్టీ మారే ప్రకటన చేశారా?

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం మళ్లీ చర్చకొచ్చింది. ఆయన తన అన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మద్దతుగా నిలిచేలా ప్రకటన చేస్తున్నారా లేక నిజంగానే బిజెపిలో చేరుతారా అన్నఅలయోయంలో కార్యకర్తలు ఉన్నారు. వెంకటరెడ్డికి పిసిసి చీఫ్ ఇవ్వకుంటే నాతో పాటూ అన్నకూడా బయటకు వస్తారన్న హెచ్చరిక ఆయన ప్రకటనలో దాగి ఉందన్న స్పురణ కలిగించారు. నిజానికి కోమటి రెడ్డి బ్రదర్స్ వ్యూహం ఏమై ఉంటుందా అని ఇప్పుడు కాంగ్రెస్‌లో మల్లగుల్లాలు పడుతున్నారు. గతంలో రాజగోపాల్ రెడ్డి బిజెపిలోకి వెళతానని ప్రచారం చేసుకున్నారు.

ఒకానొక సమయంలో ఆయనపై పార్టీ వేటు వేసేవరకు వెళ్లింది. అప్పట్లో అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి సచ్చజెప్పి ఆపారంటారు. మొన్నటి ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా రాజగోపాల్‌రెడ్డిలో అదే సీన్. రాహుల్ గాంధీని మొదలుకొని.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి వరకు అన్నీ వివాదాస్పద వ్యాఖ్యలే చేశారు. చివరకు కార్యకర్తలతో సమావేశం పెట్టి బీజేపీలోకి వెళ్తున్నట్టు ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు కొందరు వారించినా.. తనతో వచ్చే వాళ్లు రావొచ్చు అని చెప్పేశారు.

ఈ వివాదంపై చర్చ జరుగుతుండగానే.. ఆయన మళ్లీ కాలయాపన చేశారు. తాజాగా బిజెపికి మంచి ఊపు రావడంతో మళ్లీ అందులో చేరేందుకు సిద్ధం అయ్యారు. ఒకవేళ అప్పట్లో బీజేపీలో చేరి ఉంటే.. కాంగ్రెస్ ఆయనపై అనర్హత పిటిషన్ ఇచ్చేది. అధికార పార్టీ టీఆర్ఎస్ కూడా వేగంగా నిర్ణయం తీసుకునేది. ఆ విధంగా మునుగోడు ఉపఎన్నిక వచ్చేది. ఆ సమయంలో మునుగోడుకు ఉపఎన్నిక రాబోతోందని మంత్రి జగదీశ్‌రెడ్డి కూడా కామెంట్స్ చేశారు. అయితే అప్పుడున్న పరిస్థితిల్లో ఉపఎన్నికకు వెళ్లడం అంత ఈజీ కాదని అనుకున్నారో ఏమో కాంగ్రెస్‌లోనే ఉండిపోయారు రాజగోపాల్‌రెడ్డి. తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు పీసీసీ చీఫ్ ఎంపికపై కసరత్తు జరుగుతోంది. రాజగోపాల్‌రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీరియస్‌గా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. తననే సారథిని చేస్తారని అన్న ధీమాలో ఉన్న సమయంలో తిరుమలలో రాజగోపాల్‌రెడ్డి చేసిన కామెంట్స్ మళ్లీ కాంగ్రెస్‌లో హాట్ టాపిక్ అయ్యాయి. అన్నదమ్ముళ్లుగా కలిసి ఉంటాం.. వెంకటరెడ్డి కాంగ్రెస్‌లో.. తాను బీజేపీలో ఉంటామన్న తమ్ముడి వ్యాఖ్యలు అన్నకు నష్టం కలిగించేలా ఉన్నాయనే చెప్పవచ్చు. వెంకటరెడ్డికి పీసీసీ చీఫ్ పదవి ఇవ్వొద్దని అధిష్ఠానం దగ్గర వాదిస్తున్నవారికి రాజగోపాల్‌రెడ్డి ఆయుధం ఇచ్చినట్టు అయింది. లేదా అన్నకు పదవి ఇస్తే తమ్ముడు డ్రాప్ అవుతాడన ఇకూడా వ్యాఖ్యానించే వారున్నారు. పైగా తమ్ముడు చేసిన కామెంట్స్ వల్ల వెంకటరెడ్డి వెయిట్ తగ్గుతుందనే వారు ఉన్నారు. ఒకవేళ రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో చేరాలని అనుకుంటే.. వెళ్లి కాషాయ కండువా కప్పేసుకోవచ్చు. కానీ.. ఆయన అలా చేయడం లేదు. కాంగ్రెస్‌లో కొనసాగుతూనే పార్టీని ఇరకాటంలో పెట్టాలని అనుకుంటున్నట్టుగా భావిస్తున్నారు. ఆయన తన అన్నకు మద్దతుగా ఈ ప్రకటన చేశారా లేక అన్ను పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్‌లో ఉండమనే సంకేతం ఇచ్చారా అన్నది చర్చిస్తున్నారు.

అయితే బీజేపీలో చేరతానంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన ప్రకటనే రాజకీయ వర్గాల్లో మరోసారి చర్చనీయాంశమైంది. తన రాజకీయ భవిష్యత్తు, సొంత కంపెనీ ఆర్థిక శ్రేయస్సు దృష్ట్యానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజగోపాల్‌రెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలుపొందారు. వాన్నవానికి ఆ ఎన్నికల్లోనే రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలని తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి తీవ్ర ప్రయత్నాలు చేసినా సాధ్యపడలేదు. దీంతో ఫలితాలు వెల్లడైన కొద్ది రోజుల నుంచే కాంగ్రెస్‌ను వీడితేనే భవిష్యత్తు అని రాజగోపాల్ దృఢ నిశ్చయానికి వచ్చారు. కానీ, సోదరుడు వెంకట్‌రెడ్డి మాత్రం అంతర్గతంగా ఆయనతో విభేదిస్తూ వస్తున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరడంతో తానుకూడా గులాబీ గూటికి చేరాలని ప్రయత్నించారు. కానీ, అవి ఫలించక పోవడంతో తన దృష్టిని బీజేపీ వైపు మళ్లించారు. బీజేపీ కీలక నేత రాంమాధవ్‌తో ఆయన టచ్‌లో ఉంటూ వస్తున్నారు. తన నియోజకవర్గానికి చెందిన నలుగురు కీలక నేతలతో కలిసి ఢిల్లీలో మకాం వేశారు.

రాజగోపాల్‌రెడ్డికి చెందిన కంపెనీ సుశీ ఇన్‌ఫ్రా బిల్లులను టీఆర్ఎస్ సర్కారు నిలిపివేయడంతో ఆయన కంపెనీ కొంత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. పీసీసీ అధ్యక్ష రేసులో ఉన్న సోదరుడికి అనుకూల నిర్ణయం వెల్లడించేలా కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచే వ్యూహంతో కూడా రాజగోపాల్ బీజేపీలో చేరుతానంటున్నారని జిల్లాకు చెందిన టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య సుదీర్ఘకాలంగా బేధాభిప్రాయాలు ఉన్నట్టు సమాచారం. మొదట్లో ఇద్దరి ఆర్థిక అవసరాలు సుశీ ఇన్‌ఫ్రా నుంచే జరిగినా.. క్రమంగా 2018 ఎన్నికలకు ముందు నుంచే వెంకట్‌రెడ్డిని పక్కకు పెట్టినట్టు తెలుస్తోంది. టీఆర్ఎస్, బీజేపీలోకి వెళ్లాలనే ప్రయత్నాలపైనా ఇద్దరి మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వెంకట్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి ప్రయత్నాలకు మద్దతుగా సొంత పార్టీలో నేతలను కూడగట్టకుండా రాజగోపాల్‌రెడ్డి దూరంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఇరువురూ కీలక బాధ్యతల్లో ఉండాలని భావించడమే రాజకీయ విభేదాలకు కారణమని వారితో సమీపంగా మెలిగిన నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

పలు జిల్లాల్లో చిరుతల కలకలం

వరుస ఘటనలతో భయాందోళనల్లో ప్రజలు

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆదిలాబాద్, కొత్తగూడెం జిల్లాల్లో పులి కలవర పెడుతుంటే పలు జిల్లాల్లో చిరుతల సంచారంతో ప్రజలు బెంమేలెత్తుతున్నారు. వివిధ ప్రాంతాల్లో చిరుతలు పశువులపై దాడి చేస్తున్నాయి. గోదావరిఖని, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో చిరుతల సంచారం కలవరపరుస్తోంది. ప్రధానంగారామగుండం ప్రాంతాన్ని చి రుతలు కలవరపెడుతున్నాయి. గత శనివారం రాత్రి జీడీకే1వ గని ఇసుక బంకర్ వద్దకు వచ్చి పెంపుడు కుక్కలను చంపిన చిరుత నాలుగు రోజులకు జీడీకే 11ఇంక్లైన్ హాలర్ వద్ద ప్రత్యక్షమైంది. ఇప్పుడు ఏకంగా రెండు చిరుతలు ఒకేసారి గోదావరిఖని గోదావరి తీరంలోని ఎఫ్‌సీఐ పాత ఇన్ టేక్‌వెల్ సమీపంలో కనిపించడం స్థానికులను కలవరపెడుతోంది. చేపలు పట్టేందుకు వెళుతున్న జాలర్లు శ్యాముల్, లింగయ్య చిరుతపులులను చూసి పరుగులుపెట్టారు. తరువాత అక్కడే చేపలు పడుతున్న జాలర్లకు సమాచారం ఇవ్వడంతో అందరూ అప్రమత్తమయ్యారు. చిరుతలు అక్కడి నుంచి వెళ్లిపోయాక మల్కాపురంనకు వచ్చి స్థానికులకు సమాచారం ఇచ్చారు. వారు ఫారెస్టు బీట్ అధికారి నరేష్‌కు సమ చారం ఇవ్వడంతో ఆయన వచ్చి కాలిముద్రలను పరి శీలించారు. చిరుత సంచరిస్తున్నట్టుగా గుర్తించారు. ఎన్‌టీపీసీ ఎస్ఐ చంద్రమౌళి, గ్రామాభివృద్ధి అధ్యక్షుడు రహీం అక్కడకు వచ్చి పరిశీలించారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్టు అధికారులు సూచించారు. గోదావరి ఒడ్డున పంటచేన్లు ఉండడంతో మ ల్కాపురం, శాలపల్లి, జంగాలపల్లి రైతులు రాత్రి పగలు తిరుగుతుంటారు. ఈ పరిస్థితుల్లో చిరుతల సంచారం భయాందోళన రేకెత్తిస్తుంది. కాగా మంచిర్యాల అటవీ ప్రాంతం నుంచి చిరుతలు వచ్చి ఉంటాయని ఫారెస్టు అధికారులు అంచనా వేస్తున్నారు. నీటిలో ఈదుకుంటూ వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం శివారుల్లో చిరుత పులి సంచారంపై ప్రజలు ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు సింగరేణి, పోలీస్, రెవెన్యూ, అటవీశాఖలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఇకపోతే ఇటీవల కాలంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో చిరుత పులులు పశువులు, జీవాలపై దాడులకు పాల్పడుతున్నాయి. తాజాగా ఆదివారం నవాబ్‌పేట మండలం తీగలపల్లిలో నారాయణరెడ్డి అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఉన్న ఆవుపై చిరుతలు దాడి చేసి చంపేశాయి. చంపిన ఆనవాళ్ల ప్రకారం రెండు చిరుతలు దాడి చేసినట్లు అటవీ శాఖ యంత్రాంగం చెబుతోంది. అలాగే శనివారం రాత్రి పదిన్నర తర్వాత కోయిలకొండ మండలం నల్లవెల్లిలో రైతులు దామోదర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి వ్యవసాయ పొలం వద్దకు మోటార్ వేసేందుకు వెళ్లగా, వారిపై చిరుత దాడికి ప్రయత్నించింది. వారు తప్పించుకొని పరుగులు పెడుతూ ఊళ్లోకి వచ్చారు. ఇదే రైతు పొలం వద్ద శనివారం మధ్యాహ్నం చిరుతల దాడిలో మూడు మేకలు చనిపోయాయి. పది రోజుల కిందట మన్యంకొండ దేవస్థా నం పరిసర ప్రాంతాల్లో చిరుత తిరుగుతుండగా కొందరు చూసి, అధికారులకు సమాచారమిచ్చారు. పలు గ్రామాల్లో చిరుతపులులు సంచ రిస్తుండటం, పశువులపై దాడులు చేసి చంపేస్తుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులు, జీవాలను మేతకు తీసుకెళ్లాలంటే కాపరులు భయపడుతున్నారు. జిల్లాలోని అటవీ సమీప ప్రాంతాల్లో చిరుతలు తిరుగుతున్నాయని, వాటిని పట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, వరుస సంఘటనలతో పరిస్థితి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై చిరుతల సంచారాన్ని అరికట్టాలని రైతులు, పశువుల పెంపకందారులు కోరుతున్నారు.

విశాఖపైనే వైకాపా ప్రధాన దృష్టి

తీరప్రాంతంకేంద్రంగా వైకాపా అధికార కార్యక్రమాలు

విశాఖపట్టణం,జనవరి4(ఆర్ఎన్ఎ): సహజ సిద్ధంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చెబుతున్న ప్రభుత్వం మున్ముందు విశాఖనే ప్రధాన రాజధానిగా ప్రకటించే అవకాశముంది. ఇక్కడే కార్యక్రమాలను వేగవంతం చేయడం చూస్తుంటే విశాఖ కేంద్రంగా వైకాపా అధికార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణాలు పూర్తిచేసిన అమరావతి పేరుకు మాత్రమే రాజధానిగా ఉంటుందని స్పష్టం అవుతోంది. అలా చేయడం వల్ల ఎవరైనా పెట్టుబడులకు ముందుకు వస్తారా అన్నది నేతలు మాట్లాడడం లేదు. రాజధానిని మహానగరంగా అభివృద్ధి చేసుకోవాలన్న ఆలోచనకు సస్పష్టి చెప్పి సంకుచితంగా ఆలోచించడమే అన్నింటికంటే విషాదకరం. విశాఖలో పది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మరుసటి సం వత్సరం నుంచి యేటా లక్ష కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని గతంలో మంత్రి బొత్స ప్రకటించడం గమనార్హం. రాజధాని మార్పు విషయంలో వివాదం ముదురుతు న్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తోంది. జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా అప్రతిష్ఠపాలయ్యేలా చూడాలని బిజెపి మౌనం వహిస్తుందా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. కేంద్రం తీరు సస్పెన్స్‌గానే ఉన్నప్పటికీ రాజధాని వివాదం మాత్రం రగులుతూనే ఉంటుంది. ప్రపం చవ్యాప్తంగా సేవలందించడం విస్తరించడం తో జాతీయ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపె నీలన్నీ హైదరాబాద్‌లో కొలువుదీరాయి. ఆయా కంపెనీలకు హైదరాబాద్‌లో వందల ఎకరాలను కేటాయించడంతో అవి మరిం తగా విస్తరణ పథకాలతో ముందుకు సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్ ఆదాయం మరింతగా పెరగడంతో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయంలో ఢోకా లేకుండా పోయింది. అమరావతిని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా చంద్రబాబు ప్రభుత్వం మార్చివేసిందని ఇప్పుడు విమర్శిస్తున్నవారు గతంలోనూ, ఇప్పుడూ హైదరాబాద్‌లో ఏమి జరుగుతున్నదో ఒకసారి గుర్తు చేసుకోవాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్‌లోని భూములనే పెట్టుబడిగా వాడారు. అంతేగానీ ఇతర ప్రాంతాల నుంచి ఆదాయాన్ని తెచ్చి హైదరాబాద్ అభివృద్ధికి ఖర్చు చేయలేదు. సరికదా ఇక్కడ రియల్ వ్యాపారం విస్త ంచడంతో కూడా ఆదాయం భారీగాపె రిగింది. ఏ నగరమైనా అభివృద్ధి చెందిన ప్పుడు భూముల ధరలు పెరగడం సహజం. అలాంటప్పుడు ప్రభుత్వ భూముల ధర కూడా పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆదా యం సమకూరుతుంది. అలా హైదరా బాద్‌లో భూములు కొనుగోలు చేసిన వారు కూడా లాభపడ్డారు. రాజధానికి 33 వేల ఎకరాల భూమి ఎందుకు అని ప్రశ్నించిన వారు, అమరావతిని తక్కువ ఖర్చుతో అభి వృద్ధి చేసుకుంటే సరిపోతుంది. అమరావతి నిర్మాణానికి లక్ష కోట్లు కావాలి.. ప్రభుత్వం వద్ద అంత డబ్బు లేదని అంటన్నవారు ఇప్పటికైనా ప్రజలను తప్పుదారి పట్టించకుం డా ఉంటే మంచిది. మెల్లగా అభివృద్ధి చేసుకుంటూ పోయేందుకు రాజధానిని మార్చాల్సిన అవసరం ఉందా అన్న దానికి సమాధానం చెప్పాలి. ఉన్న ప్రాంతాని మంచి రాజధానిగా అభివృద్ధి చేసుకునేందుకు కేంద్రం నుంచి, ఇతర పారిశ్రామికవేత్తలనుంచి సాయం పొందవచ్చు.

తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు : మంత్రి పువ్వాడ

ఖమ్మం, జనవరి 4: అభివృద్ధిలో రోల్ మోడల్‌గా ఉండాలని.. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తూ తపన పడుతుంటే మండల సమావేశానికి రావడానికి సర్పంచ్‌లకు, ప్రజాప్రతినిధులకు తీరిక లేదా అంటూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో బాధ్యతో గెలిపించి గ్రామాభివృద్ధి చేయాలని బాధ్యతలు అప్పగిస్తే నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని ఆయన మండిపడ్డారు. సోమవారం జిల్లాలోని రఘునాథపాలెం మండలం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

సాధారణ సర్వసభ్య సమావేశానికి వచ్చిన అధికారులు పనుల పురోగతిలో వివరాలను తెలియజేయడంతో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజా ప్రతినిధులు కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి విషయంలో గ్రామాలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికారులపై ఉందని ఆయన అన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత, ఖమ్మం మార్కెట్ చైర్మన్ వెంకటరమణ, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

కరోనా వేళ కొత్తగా ఆలోచన చేయాలి

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి దేశమంతటా వ్యాపించడంతో, మనం ఇప్పుడు సంధి కాలంలో ఉన్నాం. మహమ్మారి తరువాత, ఈ దేశ నిర్మాణం కోసం మన కార్యాచరణ ఏకాగ్రతతో, ఉద్ధృతంగా ఉండాలి. మనంఆరోగ్య పరంగా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. ముఖ్యంగా యువతలో కోరుకున్న ఉద్యోగం కోసం ఎదురుచూసే మనస్తత్వం పోవాలి. పని ఏదైనా చేసుకుంటూ పోవాలన్న ఆలోచన పెరగాలి. గ్రామాల్లో నేటికీ వ్యవసాయ పనులకు కూలీలు దొరకడం లేదు. చిన్నాచితకా పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావాడం లేదు. మన సమాజంలోని సమస్యలపై పాలకులతో పాటు, యువత కూడా దృష్టి సారించాలి. ఆ సమస్యలకు పరిష్కారం అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. కొత్త ఆవిష్కరణలు చెయ్యాలి. దేశం కోసం అద్భుతమైన అవకాశాలను సృష్టించాలి. నైపుణ్యం మీదా, మీ పట్టుదల మీదా, స్ఫూర్తిదాయకమైన మీ పనితీరు మీద దేశ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. కరోనా సమయంలో కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఆధునిక అవసరాలకు అనుగుణంగా, ప్రపంచానికి మనమంతా ఎలా కనిపించాలనుకంటున్నారో ఆలోచించండి. లోకం ముందు నటించకండి. మీ అంతర్గత స్వభావం అవసరపడతామో ఆలోచించి ముందుకు సాగాలని పెద్దలు సూచిస్తున్నారు. అనేక నైపుణ్యాలు ఉన్నా వాటితో అవకాశాలను సృష్టించుకునే దిశగా సాగాల్సి ఉంది. మనచుట్టూ ఉన్నవారితో సామరస్యంగా, సంఘర్షణలకు దూరంగా ఉంటూ ముందుకు సాగాలి. మన ఆలోచనలకూ, ఊహలకు తగిన శక్తి ఉంటే, ఆ శక్తిని సక్రమంగా వినియోగించుకుంటే అవి మనకు ఊతకర్రలుగా మారగలవు. తొలుత మనకున్న పరిమితులను తొలగించుకోవాలి. మనం కోరుకొనే కొత్తదనం పాతదానికన్నా ప్రమాదంగా ఉంటే,పనికి రానిదైతే ప్రయోజనం లేదు. అందుకే నిర్ణయం తీసుకోవడానికి ముందు అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకోవాలి. అందుకోసం ప్రశాంతంగా ఆలోచించాలి. కోరుకుంటున్న మార్పులేమిటో మనసం చేసుకోవాలి. కొత్త ఆలోచనల, భావోద్వేగాల, మీరు చేయగలిగే పనుల పరిమితులను దాటేదిగా ఉండాలి. అప్పుడే విజయాలను సొంతం చేసుకోగలం. ఈ క్రమంలో భగవద్గీత మనకు నిత్యం స్ఫూర్తిమంత్రం కావాలి. అప్పుడే మన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించగలం. కరోనా సంక్షోభ వేళ కొత్త మార్గాలను ఎంచుకుని ముందుకు సాగితే అంతిమ విజయం మనదే అవుతుంది.

సైబర్ నేరాలు ,ఆన్‌లైన్ మోసాలపై తస్మాత్ జాగ్రత్త

రాజన్న సిరిసిల్ల, జనవరి 4 (నేటినిజం ప్రతినిధి):సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని వేములవాడ టౌన్ ఎస్సై రామ చంద్రం అన్నారు

సోమవారంరాజన్న

ఖమ్మం కార్పొరేషన్ లక్ష్యంగా బిజెపి వ్యూహాలు

రాజకీయ శిక్షణా తరగతుల్లో ఇదే ప్రధాన అంశంగా చర్చ
పలు కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లేలా చర్యలు
అదేదారిలో కాంగ్రెస్ కార్యక్రమాలతో ముందుకు

ఖమ్మం,జనవరి4(ఆర్ఎన్ఎ): ఖమ్మం కార్పోరేషన్‌లో విజయమే లక్ష్యంగా బిజెపి కార్యాచరణ చేపట్టింది. ఇక్కడ అనేక కార్యక్రమాలతో ముందుకు పోతోంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. స్థానిక వర్తక సంఘ భవనంలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ శిబిరం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో విజయవంతగా ముగిసాయి. శిక్షణ శిబిరం వక్తలుగా మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ఏ.శ్రీనివాస్, ఐకార్ మెంబర్ బైరె డ్డి ప్రభాకర్‌రెడ్డి, పిల్లి రాజేశ్వరరావు, జయశ్రీ వ్యవహరించారు. రెండో రోజు ముగింపు శిక్షణ తరగతులకు ముఖ్య వక్తలుగా కేంద్ర కార్యవర్గ సభ్యులు పేరాల శేఖర్, చిలుకూరి రమేష్, గోలి మధుసూధన్‌రెడ్డి, హరి, కే. రవీందర్ వ్యవహరించారు. శిక్షణ తరగతులలో పార్టీ చరిత్ర వికాసం, దేశ సైద్దాంతిక స్రవంతి దేశ రాజకీయాల్లో మార్పులు, మన బాధ్యతలతోపాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులతోపాటు పలు అంశాలపై బోధించారు. ఓ వైపు కార్పొరేషన్ పాలకవర్గ పదవీ కాలం గడువు దగ్గర పడుతుండడం.. మరోవైపు త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ రాబోతోందన్న ప్రచారంతో బిజెపి వ్యూహాత్మ కంగా ముందుకు సాగుతోంది. ఖమ్మం బరిలో నిలిచి.. గెలిచి.. పట్టు నిలుపుకోవాలని బీజేపీ తన వ్యూహాలకు పదునుపెట్టింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. దుబ్బాక,గ్రేటర్ ఎన్నికల్లో విజయాలతో ఉరకేలేస్తోంది. ఖమ్మంలో కూడా కమలం వికాసం తథ్యమని, పటిష్ఠ వ్యూహాలు అమలు చేసి ఎన్నికల్లో గెలుపు బావుటా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే డివిజన్ కమిటీల ఏర్పాటుతోపాటు రాష్ట్ర నేతలు ఖమ్మం క్యూకడుతున్నారు. అన్ని డివిజన్ కమిటీలకు కార్పొరేషన్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఉన్న చింతల రామచంద్రారెడ్డి.. కేడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, పువ్వాడ టార్గెట్‌గా విమర్శలు సంధిస్తున్నారు. టీఆర్ఎస్‌ను ఢీకొట్టి నిలిచేది తామేనంటూ బీజేపీ సంకేతాలిస్తోంది. మరోవైపు టీఆర్ఎస్ తరపున అభ్యర్థిత్వం కష్టమని భావిసున్నన్న నేతలు బీజేపీ వైపు చూస్తుండగా.. అలాంటి వారిలో గెలుపుగుర్రాల కోసం కమలనాథులు ఎదురుచూస్తున్నారు. డివిజన్లలో మంచి పట్టున్న నేతల ఇళ్లకు వెళ్లి.. బీజేపీలోకి ఆహ్వానిస్తున్నారు. ఉద్యోగ, వ్యాపారవర్గాలతోపాటు ఆయా కులసంఘాలు, వృత్తిసంఘాలను దగ్గర చేర్చుకొనేందుకు కసరత్తు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నుంచి వస్తున్న నిధులు, ఖమ్మంలో జరిగే అభివృద్ధి పనుల్లో కేంద్రం వాటా ఎంత ఉంటోంది లాంటి అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మరోవైపు నగరంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేలా నాయకులు.. కాంగ్రెస్ కవాతు, రైతుల సంఘీభావంగా దీక్షలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ కవాతుకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న రైతు వ్యతిరేక చర్యలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమాలు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొంత వేలు చేస్తాయని నేతలు భావిస్తున్నారు. అధికార టీఆర్ఎస్‌ను ఢీ కొట్టేందుకు అవసరమైతే వామపక్షాలు, టీడీపీతో పొత్తుపెట్టుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా ఖమ్మం కార్పొరేషన్‌ను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార, విపక్షాలు పావులు కదుపుతున్నాయి. ఈ క్రమంలో పార్టీల నేతలు పోటాపోటీ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నారు. అధికార పార్టీ అభివృద్ధి మంత్రంతో ముందుకు సాగుతుండగా.. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటుబ్యాంకును తమవైపునకు తిప్పుకొనేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. టీఆర్ఎస్‌ను ఢీ కొట్టడమే లక్ష్యంగా విపక్షాలు కలిసొచ్చే పార్టీలతో పొత్తులకు వ్యూహాలు రచిస్తున్నాయి. ఎవరికి వారు పటిష్ఠ ప్రణాళికలతో ఎన్నికల దిశగా అడుగులు వేస్తుండడంతో ఖమ్మం రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. ఇదే సమయంలో అధికార టీఆర్ఎస్‌కు.. పోటీగా కాంగ్రెస్, బీజేపీలు సై అంటే సై అన్నట్టుగా మాటల యుద్ధానికి దిగుతుండటం మరింత కాకపెంచుతోంది.

రూరల్ జడ్పీటీసీపై కన్నేసిన బిజెపి

గెలవడం ద్వారా సత్తా చాటేందుకు రంగం సిద్ధం

ఆదిలాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): ఆదిలాబాద్‌రూరల్ మండల జడ్పీటీసీ ఎన్నికపై కసరత్తు మొదలయ్యింది. ఈ ఎన్నిక ద్వారా సత్తా చాటాలని బిజెపి యత్నిస్తోంది. అలాగే పట్టు నిలుపుకోవడానికి అధికార టిఆర్ఎస్ కూడా గట్టిగానే యత్నిస్తోంది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ప్రధాన పార్టీలన్నీ హడావిడి చేస్తున్నాయి. ఇప్పటికే మండలాన్ని ఒకటి రెండు సార్లు చుట్టేసిన ప్రధాన పార్టీల నేతలు గెలుపు అవకాశాలను అంచనా వేసుకుంటున్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీతో పాటు బీజేపీ నేతలు జడ్పీటీసీ ఎన్నికను సవాలుగా తీసుకుంటున్నారు. ప్రధానంగా మాజీమంత్రి ఎమ్మెల్యే జోగురామన్న దీనిపై తీవ్రంగానే కసరత్తు చేస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీలు మరింత పట్టుబిగిస్తున్నాయి. జడ్పీ వైస్ చైర్మన్ ఆరే రాజన్న కరోనా బారిన పడి మృతి చెందగా ఆ స్థానం ఖాళీ ఏర్పడింది. ఇక్కడ ఎన్నిక నిర్వహించాలని ఇప్పటికే అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. దీంతో త్వరలోనే ఎన్నిక నిర్వహించేందుకు అవకాశం కనిపిస్తోంది.

లాగైనా గెలిచి జడ్పీ పాలనలో చక్రం తిప్పాలని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఆదిలాబాద్ మండల జడ్పీటీసీ ఎన్నికను నిర్వహించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉండడంతో ప్రధాన పార్టీలన్ని గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టాయి. కొంత మంది స్వతంత్య అభ్యర్థులు బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నారు. జడ్పీటీసీ ఎన్నిక రావడం ఖాయమని తెలిసిపోవడంతో అధికార టీఆర్ఎస్ పార్టీ అన్ని పార్టీల కంటే అభ్యర్థిని ప్రకటించింది. జడ్పీ వైస్ చైర్మన్ ఆరే రాజన్న తనయుడు నరేష్‌ను టీఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు చేస్తూ ఎమ్మెల్యే జోగు రామన్న అధికారిక ప్రకటన చేశారు.

అభ్యర్థి గెలుపును నిర్ణయించే గ్రామాలలో చాందా(టి) ప్రధానం కావడంతో అక్కడి నుంచే అభ్యర్థిని దింపేందుకు టీఆర్ఎస్ సిద్ధమయ్యింది. ఆరే రాజన్న కుటుంబం నుంచి అభ్యర్థిని ఖరారు చేయడం పట్ల రాజకీయ ఎత్తుగడ ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో సానుభూతితో పాటు పార్టీ పట్ల విశ్వాసాన్ని నిలుపుకునేందుకు ప్రయత్నిస్తోంది. గతంలో బీజేపీ పార్టీ తరపున జడ్పీటీసీగా పోటీచేసి ఓటమి పాలైన దారుట్ల జీవన్ కారు పార్టీలో చేరిపోయినా ఆయనకు అవకాశం దక్కలేదు. దీంతో ఆ పార్టీలోనే కొనసాగుతారా తిరిగి కమలం పార్టీ గూటికే చేరిపోతారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇన్నాళ్లు బీజేపీలో ఎంపీ సోయం బాపూరావు తనయుడు సోయం వెంకటేశ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ తనయుడు బన్నీ మధ్యలో పోటీ కనిపించినా పాయల శంకర్ తనయుడి వైపే మొగ్గు కనిపిస్తోలంది. పార్టీ క్యాడర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు బన్నీ అభ్యర్థిత్వాన్నే ఖరారు చేయాలని పట్టుబడుతున్నారు. సోయం వెంకటేశ్ జడ్పీటీసీ బరిలో ఉంటారని బలంగా ప్రచారం జరిగినా పార్టీ శ్రేణుల అభిప్రాయానికి అనుగుణంగా బన్నీని బరిలో దింపే అవకాశం కనిపిస్తోంది. పాయల శంకర్ సొంత నియోజకవర్గం కావడంతో భవిష్యత్తులో ఆయనకు కలిసివచ్చే అవకాశం ఉందం టు న్నారు. ప్రస్తుత అడ సర్పంచ్ బన్నీని బరిలో దింపాలనే భావనతో బీజేపీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. గెలుపును నిర్ణయించే చాందా (టి), యాపల్‌గూడ, పొచ్చెర, లాండసాంగి గ్రామాల్లో బీజేపీ క్యాడర్ బలంగా ఉండడంతో పాటు ఆదివాసీల ఓట్లు కలిసి వస్తాయనే భావనతో బీజేపీ నేతలు కనిపిస్తున్నారు. పాయల శంకర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే అధికారికంగా బన్నీ అభ్యర్థిత్వం ఖరారయ్యే అవకాశం ఉంది.

ఆదిలాబాద్ జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నామ మాత్రంగానే ప్రభావం చూపే అవకాశం ఉందన్న వాదనలు బలంగా వినిపిస్తు న్నాయి. వరుస ఓటమిలతో పూర్తిగా డీలా పడిపోయిన కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మండలంలో అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. సోమవారం కొండ గంగాధర్‌ను కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా ఖరారు చేసింది. ఆ పార్టీలో పోటీ చే సేందుకు మరెవరూ ముందుకు రాకపోవడంతో కొండ గంగాధర్ పేరునే ప్రకటించారు. అయితే అధికార టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు దీటైన అభ్యర్థిని ప్రకటించ లేదన్న అభిప్రాయాలు కాంగ్రెస్ పార్టీల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోయిన రాజన్న కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు జడ్పీ వైస్ చైర్మన్ పదవిని ఎరగా వాడుకునే అవకాశం కనిపిస్తోంది. ముందు నుంచి జడ్పీ వైస్ చైర్మన్ రేసులో ఉన్న తాంసి, జైనథ్, బేల జడ్పీటీసీలపై ఆదిలాబాద్ జడ్పీటీసీ స్థానాన్ని గెలిపించే బాధ్యతలను అప్పగిం చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తన సొంత నియోజక వర్గంలోని బేల జడ్పీటీసీ వైపే జోగు రామన్న మొగ్గు చూపుతున్నట్లు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది.

పివి సంస్కరణలే నేటికీ అనుసరణీయం

ఆయన దార్శనిక నేత అన్న ప్రముఖులు
గాంధీభవన్‌లో పివి శతజయంతి వేడుకలు ప్రారంభం

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): పివి సంస్కరణలే దేశానికి ఆదర్శంగా నిలిచాయని ,ఆయన మనకు మార్గదర్శి అని పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పివి నిర్దేశం కారణంగానే దేశం ఆర్థిక పురోగతి సాధించిందన్నారు. గాంధీభవన్‌లో పివి శతజయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దార్శనిక నేత పివి అని అన్నారు. ఆయన అనుసరించిన విధానాలు ఎప్పుడూ అవసరమని అన్నారు. కేంద్రం వ్యవసాయ చట్టాలతో రైతులను ఆదుకుంటున్నదని మండిపడ్డారు. మాజీమంత్రి గీతారెడ్డి మాట్లాడుతూ పివి దార్శనిక నేత అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీవాడు కావడం మనకంతా గర్వకారణమని అన్నారు. ఇకపోతే మాజీ ప్రధాని పీవీ నరసింహా రావులో అనేక పార్శ్వాలు ఉన్నాయని ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్ అన్నారు. ఇందిరా భవన్‌లో సోమవారం జరిగిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్లు నడిపిన పీవీ.. ఉమ్మడి ఏపీ సీఎంగా పూర్తికాలం కొనసాగలేక పోయారన్నారు. సరిగ్గా వ్యవహరించే వారికి ఎక్కువ కాలం మనుగడ ఉండదనడానికి పీవీ ఉదాహరణ అన్నారు. బలవంతుల ముందు పీవీ కూడా బాధితుడేనన్నారు. బాబ్రీ విధ్వంసాన్ని పీవీ కోరుకోలేదని, అది అనుకోకుండా జరిగిన సంఘటన అన్నారు. సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం రెండూ జరగాలని పీవీ కోరుకున్నారన్నారు. పీవీ తెచ్చిన సంస్కరణల క్రమాన్నే బీజేపీ కొనసాగిస్తోందన్నారు. భూసంస్కరణలు పూర్తిగా సమర్ధించదగ్గవి కానీ, ఆర్థిక సంస్కరణలు వివాదాస్పదమైనవని పేర్కొన్నారు. రైతు ఉద్యమంపై కాంగ్రెస్ స్పష్టమైన వైఖరితో ఉండాలని సూచించారు. సామాజిక సమీకరణాల దృష్ట్యానే పీవీ సమైక్యవాదిగా ఉన్నారని తాను భావిస్తున్నట్టు తెలిపారు. చనిపోయిన వారిని కూడా ఫిరాయింపు చేసే కొత్త ఉద్యమాన్ని టీఆర్ఎస్ మొదలు పెట్టిందని విమర్శించారు. పీవీని టీఆర్ఎస్ ఎలా ఓన్ చేసుకుంటుందని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పార్టీది అవకాశ వాదమే అని కె.శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్ర మూర్తి, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, ఎమ్మెల్యేలు శ్రీధర్ బాబు, జగ్గారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, కమిటీ అధ్యక్షురాలు గీతారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు, కన్వీనర్ మహేష్ గౌడ్, మర్రి శశిధర్ రెడ్డి, వంశీ చంద్ రెడ్డి, మల్లు రవి, కోదండ రెడ్డి, మాజీ మంత్రి వినోద్ తదితరులు పాల్గొన్నారు. పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని దుర్భర పరిస్థితులు

నిరుద్యోగులను పూర్తిగా వంచించారు
సొంత కుటుంబ ప్రయోజనాలకే కెసిర్ ప్రాముఖ్యం
పోరాటం ఉధృతం చేసేందుకే దీక్షకు దిగాల్సి వచ్చింది: కోదండరామ్

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఎన్నడూ చూడని దుర్భరం కనిపిస్తుంది అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఇక్కడ బతుకు దేరువు కరువయ్యింది. నిరుద్యోగులు, రైతులు, ప్రయివేట్ టీచర్లు ఉపాధి కొలిపోయారు. వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అందుకే మనుషులుగా స్పందిస్తున్నామని అన్నారు. అందుకే పోరాటం ఉధృతం చేసాము...రెండు రోజుల నిరాహార దీక్ష చేపట్టాము. శాంతియుత దీక్షకు అనుమతి ఇవ్వలేదు. హింస చెలరేగుతున్నది అనడం దౌర్భాగ్యం. ఉద్యోగాల భర్తీ మాటలే తప్ప అమలు లేదు. ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాలు ఎత్తి వేశారు.. 500 కోట్లు ఇస్తే టీచర్లు, చిన్న పాఠశాలలు బతుకుతాయి అని పేర్కొన్నారు. తమ కుటుంబం ఆదాయం తప్ప.మరో ఆలోచన కేసీఆర్‌కు లేదని తెలిపారు. పెద్ద కంపెనీ లకు భూములు, కాంట్రాక్టర్‌లకు పనులు అప్ప చెప్పి కమిషన్ తీసుకుంటున్నారు. బతుకు దేరువే తెలంగాణ సాధనకు కారణం. కానిప్పుడు బతుకు దేరువు కల్పించే పరిస్థితి లేదు. ఐక్యంగా సాగుదాం మన సమస్యలు పరిష్కరించుకుందాం.. ఇది ఆరంభం మాత్రమే.. ఉద్యోగాల క్యాలెండర్ ఎందుకు విడుదల చేయరని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఎక్కడ..ప్రయివేటు టీచర్ల సమస్యలు ఎందుకు పరిష్కరించారు... తెలంగాణ అభివృద్ధి మీరు చేయలేరు.. భవిష్యత్ కు దారి మేమే వేసుకుంటాం.. మీకు చేతకాదు మీరు వెంటనే దిగిపోవాలి అని అన్నారు. తెలంగాణ సాధన కన్నా తెలంగాణ అభివృద్ధి పై పోరాటం తీవ్ర తరం చేస్తాం. ఈ నెల 20 వరకు అందరిని కలుపుకోవడానికి జిల్లాజిల్లా సమావేశాలు నిర్వహిస్తాం.. ఫిబ్రవరి 3 వ వారం లో మిలియన్ మార్చ్ తరహాలో హైదరాబాద్ లో మరో మిలియన్ మార్చ్ నిర్వహిస్తాం.. ఢిల్లీ రైతులే మనకు ఆదర్శం.. ఢిల్లీ రైతులు చూపిన మార్గంలో ఎత్తిన పిడికిలితో సాగుదాం.. ఆ ఒక్క కుటుంబం తప్ప రాష్ట్రం లో ఏ ఒక్క కుటుంబం బాగుపడలేదు.. మన బతుకుదేరువు కోసంఅందరం కలిసి చలో హైదరాబాద్ పిలుపునిద్దాం... కోట్లాడి న్యాయాన్ని సాధించుకుందాం అని కోదండరాం పేర్కొన్నారు.

ఆయుర్వేదిక్ మౌత్‌వాష్ 'డాబర్ రెడ్ పుల్లింగ్ ఆయిల్'ను విడుదల చేసిన డాబర్

హైదరాబాద్, జనవరి 4 ః భారతదేశంలో సుప్రసిద్ధ శాస్త్ర విజ్ఞాన ఆధారిత ఆయుర్వేద కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ నేడు ఆయుర్వేద మౌత్‌వాష్ 'డాబర్ రెడ్ పుల్లింగ్' ఆయిల్ విడుదల చేసింది. తద్వారా ఓరల్ కేర్ మార్కెట్‌లో పూర్తి సరికొత్త విభాగం సృష్టించింది. దంతాలు మరియు చిగుళ్ల కోసం విడుదల చేసిన ఈ ఆయుర్వేద డిటాక్స్, డాబర్‌కు మాత్రమే కాదు భారతదేశపు ఆయుర్వేద ఉత్పత్తుల పరిశ్రమలో తొలిసారి. ఇది నోటి సంరక్షణ పరంగా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటుగా తమ ప్రతిష్ఠాత్మక ఆయుర్వేదిక్ టూత్ పేస్ట్ బ్రాండ్, డాబర్ రెడ్ బ్రాండ్ కింద విడుదలయింది.

ఈ ఆవిష్కరణ గురించి డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్?ఓరల్ కేర్ శ్రీ హరక్వాల్ సింగ్ మాట్లాడుతూ "డాబర్ రెడ్ పుల్లింగ్ ఆయిల్, సహజసిద్ధమైన ఆయుర్వేదిక్ మౌత్‌వాష్. దీనిలో సహజసిద్ధమైన నేచురల్ ఆయిల్స్, వనమూలికలు ఉంటాయి. దీనిలో ఆల్కహాల్ జోడించబడలేదు. ఆయుర్వేద గ్రంధాలలో వివరించిన ప్రక్రియలకనుగుణంగా ఇది తీర్చిదిద్దబడింది మరియు ప్రపంచానికి కవల?గండుష చికిత్సను పరిచయం చేస్తుంది. దీనిలో చిగురువాపు మరియు గార నిరోధించే కొబ్బరి నూనె ; దంతాలు మరియు చిగుళ్లను బలోపేతం చేసే నువ్వుల నూనె ; చెడు శ్వాసను నిరోధించే తులసి ; పంటి నొప్పి నివారించే లవంగం ; గొంతు మంట నివారించే దాల్చిన చెక్క నూనె మరియు దంతక్షయం నివారించే వామాకు ఉన్నాయి. నోటి సంరక్షణ ప్రయోజనాలతో పాటుగా ఈ చికిత్సతో పలు రకాల ఆరోగ్య సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. దంతాలను దృఢంగా మార్చడంతో పాటుగా చిగుళ్లను గట్టి పరిచే డాబర్ రెడ్ పుల్లింగ్ ఆయిల్, 99.9% క్రిములను నాశనం చేసి సంపూర్ణ నోటి సంరక్షణ అందిస్తుంది" అని అన్నారు. డాబర్ రెడ్ పుల్లింగ్ ఆయిల్ 195 మిల్లీ లీటర్ల ప్యాక్ ధర 275 రూపాయలు. ఇది తొలుత సుప్రసిద్ధ ఈ?కామర్స్ వేదికల వద్ద లభ్యమవుతుంది. అనంతరకాలంలో సాధారణవాణిజ్య ప్రాంగణాల వద్ద కూడా లభ్యమవుతుంది.

దేవాలయాలపై దాడులు హిందుత్వపైనే

వరుస దాడులు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం
బొత్సకు విజయనరం రాజులను విమర్శించే స్థాయి లేదు
మండిపడ్డ మాజీమంత్రి, టిడిపి నేత అయ్యన్న పాత్రుడు

విశాఖపట్నం,జనవరి4(ఆర్ఎన్ఎ): ఏపీ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు సీఎం జగన్, డిజిపి గౌతమ్ సవాంగ్ లే కారణమని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో హిందుత్వాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని... .వరుసగా గుళ్ళపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అశోక్ గజపతి రాజు గురించి మాట్లాడే అర్హత లేని వాళ్ళు కూడా...ఈ రోజు విమర్శిస్తున్నారన్నారు. అశోక్ గజపతిరాజు కుటుంబం కోసం, వారి వంశం గురించి తెలుసుకుని మాట్లాడాలని చురకలు అంటించారు. దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడే తీరు అప్రజాస్వామికమని.. ముందు దేవాలయాలు పై జరుగుతున్న దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి వెల్లంపల్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అశోక్ గజపతి రాజుకు వెల్లంపల్లి క్షమాపణ చెప్పాలన్నారు. మానస ట్రస్ట్ గురించి కనీసం తెలియని మహిళను చైర్మన్ గా నియమిస్తారా.? విజయసాయిరెడ్డి స్థాయి మరిచి మాట్లాడితున్నారని ఫైర్ అయ్యారు. వోక్స్ వాగన్ కంపెనీ విశాఖ నుంచి వెళ్లిపోవడానికి కారకుడు మంత్రి బొత్స అని.. ప్రజలు బొత్స గురించి తెలుసుకున్నారన్నారు. పేకాట క్లబ్ నడిపేవాళ్ళు మంత్రిగా ఉన్నారని మండిపడ్డారు. దేవాలయాలపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు బాధ్యతగా, డీజీపీని రీకాల్ చేయాలన్నారు. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే, ఒక్క పీఠాధిపతి కూడా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

విజయనగరం మహారాజులను విమర్శించే స్థాయి లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి బొత్స సత్యనారాయణపై హెచ్చరించారు. విజయనగరం రాజుల వద్ద మంత్రి బొత్స.. తాతలు, తండ్రులు పనిచేసిన సంగతి తనకు తెలుసునని అన్నారు. ఇప్పుడు మంత్రి అయినంత మాత్రాన మహారాజులను విమర్శించే స్థాయి ఉందా? అంటూ ప్రశ్నించారు. విజయసాయి ఏమో వ్యాఖ్యలు చేస్తే సమర్థించడం సరికాదని, తప్పు చేస్తే సరిద్దాలని సూచించారు. చంద్రబాబు నోరు అదుపులో పెట్టుకోకపోతే అదుపులో పెడతామని అంటారా?.. ఏం చేస్తారని అయ్యన్న ప్రశ్నించారు. మంత్రి బొత్స చరిత్ర కూడా అయిపోయిం దన్నారు. వోక్స్‌వ్యాగన్ కారుల కంపెనీలో అక్రమాలకు పాల్పడలేదా? అని నిలదీశారు. వైసీపీ నేతల వ్యాఖ్యలను అన్నీ పార్టీల నేతలు ఖండిస్తున్నారని అయ్యన్న పాత్రుడు అన్నారు.

ఎపిలో ఆయలాలపై వరుస దాడులు అమానుషం

కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలి: లక్ష్మణ్

తిరుమల,జనవరి4(ఆర్ఎన్ఎ): ఎపిలో వరుసగా అలయాయలపై జరుగుతున్న దాడులను సీఎం జగన్ తక్కువ చేసి మాట్లాడటం సరికాదని బిజెపి ఓబిసి ఛైర్మన్ లక్ష్మణ్ మండిపడ్డారు. దేవాలయాలపై దాడులను తక్కువ చేసి మాట్లాడడం సరికాదన్నారు. ఆలయాలపై దాడులకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టాటానికి తిరుపతి ఉపఎన్నికలో బీజేపీ, జనసేన అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేత లక్ష్మణ్ పిలుపునిచ్చారు.తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ.. దాడులకు పాల్పడ్డ వారు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కఠినమైన చర్యలు లేకపోవడం వల్లనే..మళ్ళీ మళ్ళీ ఆలయాలపై దాడులు చేస్తున్నారన్నారు. లేదంటే దేవాదాయ శాఖను ఎత్తేసి ఆలయాలను హిందు సమాజానికి ఇవ్వాలన్నారు. ఆలయాల దాడుల వెనుక బీజేపీ ఉందని సీపీఐ నారాయణ మతిస్థిమితం కోల్పోయి మాట్లాతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి, వైసీపీకి సీపీఐ తోక పార్టీగా మారిందని విమర్శించారు.

టెక్కలిలో బుద్ధ విగ్రహాల ధ్వంసం

శ్రీకాకుళం,జనవరి4(ఆర్ఎన్ఎ): ఏపీలో విగ్రహాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో గౌతమ బుద్ధుని విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఎర్రన్నాయుడు పార్కులో బుద్ధునితోపాటు మరికొన్ని విగ్రహాలను టీడీపీ హయాంలో ఏర్పాటు చేశారు. అయితే నిన్న రాత్రి బుద్ధిడి విగ్రహం కుడి చేయి విరిగి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది బుద్ధిని విగ్రహాన్ని పరిశీలించారు. ఆకతాయిల పనా? లేక ఎవరైనా కావాలని చేశారా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మరోవైపు ధ్వంసమైన విగ్రహానికి అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

బిజెపి కార్యకర్తలు రోడ్డుమీదకు వస్తే ... వైకాపా మూటాముల్లె సర్దుకోవాల్సిందే

దేవుళ్ళ విగ్రహాల ధ్వంసం దుర్మార్గం
బైబిల్ కావలో..భగవద్గీత కావాలో తేల్చుకోండి
తిరుపతి ఉప ఎనిన్నకల కోసం దేశం ఎదురు చూస్తోంది
మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు హెచ్చరికలు

హైదరాబాద్,జనవరి4(ఆర్ఎన్ఎ): బీజేపీ కార్యకర్తలు రోడ్డుమీదికొస్తే వైఎస్సార్సీపీ మూటాముల్లె సర్దుకోవాల్సిందేనని బీజేపీ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ ఘాటుగా హెచ్చరించారు. ఏపీలో హిందు ధర్మంపై అధికార పార్టీ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామమన్నారు. దేవుళ్ళ విగ్రహాలను దుర్మార్గంగా ధ్వంసం చేస్తున్నారన్నారు. ఇక్కడ అధికార పార్టీ ఒక మతానికి వత్తాసు పలుకుతుంటే.. అక్కడ ఒక మతమే రాజ్యం ఏలుతుందన్నారు. ఏపీలో దమ్మున్న కార్యకర్తలు ఉన్నారని.. వారి సహనాన్ని పిరికి తనంగా బావించొద్దన్నారు. సోము వీర్రాజు నాయకత్వంలో ఏపీ బీజేపీ పోరాటానికి సిద్ధమవుతుందని, తెలంగాణ బీజేపీ కార్యకర్తల కంటే ఏపీ కార్యకర్తలు బలవంతులని పేర్కొన్నారు. ఒక మతానికి వత్తాసు పలికితే ఇక్కడ హిందువులు ఓటు బ్యాంకుగా మారి దుబ్బాక, జీహెచ్ఎంసీలో బుద్ధి చెప్పారన్నారు. తిరుపతిలో హిందువులు కూడా ఓటు బ్యాంకుగా మారాలన్నారు. ఏడుకొండల వాడ వెంకటరమణ అనే పార్టీ కావాలా?.బైబిల్